రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## చిరస్మరణీయుడు బిందేశ్వరి ప్రసాద్ మండల్

**కొడంగల్, ఆగస్టు25, ప్రభాతవార్త :** బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జిల్లా జడ్జ్ బిందేశ్వరి ప్రసాద్ మండల్ ఓబిసిలకు కేంద్రప్రభుత్వ ఉద్యోగ, విద్యాసంస్థలలో 27% రిజర్వేషన్లు కల్పించిన మహనీయుడని కొడంగల్ తాలుక బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ్‌యాదవ్ అన్నారు. జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు కొడంగల్ పట్టణంలో బిపి మండల్ 106వ జయంతి సందర్భంగా చిత్రపటంకు పూలమాలవేసి నివాళులర్పించి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. భారతదేశ జనాభాలో సగభాగం ఉన్న ఓబిసిల కోసం 11రకాల జీవనప్రమాణాలను కొలమానంగా సూమారు 3000లకుపైగా ఉన్న కులాలను అధ్యయనంచేసి ఓబిసిలు ఎదుర్కోంటున్న సమస్యలను తెలుసుకోని ఆనాటి కేంద్రప్రభుత్వంకు నివేదికను అందజేయడం జరిగిందని వాటిని అమలు చేయకుండా ఓబిసిలకు తీరని అన్యాయం అనాటి ప్రభుత్వం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది వెంకటయ్య, ఓం ప్రకాష్ మున్నూరు, మాజీ సర్పంచులు నర్సయ్య గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, నర్సి ములుయాదవ్, రాములు తదితరులు పాల్గోన్నారు.

## నేడు పోలీసులకు, యువతకు వాలీబాల్ పోటీలు

**శామీర్‌పేట, ఆగస్టు 25, ప్రభాతవార్త** మజీద్‌పూర్‌లోని జైన్ హెరిటేజ్ స్కూల్‌లో పోలీసులకు, యువతకు సోమవారం వాలీబాల్ పోటీలు నిర్వహించటం జరుగుతుందని, ఆసక్తి గల యువకులు ఈ పోటీల్లో పాల్గొనాలని శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల యువకులు 18సంవత్సరాలకు పై బడిన వారు ఆసక్తిగల యువత ఈ పోటీల్లో పాల్గొనవచ్చని ఆయన సూచించారు. పోలీసులకు, ప్రజలకు మధ్య స్నేహ పూర్వక ఆహ్లాదకరమైన వాతావరణం కోసం పోలీసులకు, యువతకు వాటీబాల్ పోటీలు నిర్వహించుకోవటం జరుగుతుందన్నారు. గ్రామాల యువతను క్రీడల వైపు ప్రోత్సహించటానికి కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగానే శామీర్‌పేట పోలీసుల ఆధ్వర్యంలో పిఎస్ పరిధిలోని అన్ని గ్రామాల యువతకు 26న సోమవారం వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. శామీర్‌పేట మండలం మజీద్‌పూర్‌లోని జైన్ హెరిటేజ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో వాలీబాల్ పోటీల నిర్వాహణకు ఏర్పాట్లు చేయటం జరిగిందని, యువకులు పాల్గొనాలని శామీర్‌పేట సిఐ శ్రీనాథ్ కోరారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### మార్వాడి యువమంచ్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

**తాండూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మార్వాడి యువమంచ్ ప్రతినిధులు తెలిపారు. ఆదివారం తాండూరు పట్టణంలో మార్వాడి యువమంచ్ ఆద్వర్యంలో పర్యావరణ పరిరక్షణతో పాటు అరోగ్యాన్ని కాపాడుకోవడంపై అవగాహన కల్పించేందకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జాతీయ క్రీడా దినోత్సవం, క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవాన్ని పురష్కరించుకొని అఖిల భారత మార్వాడి యువమంచ్ పిలుపుమేరకు సైక్లోథిన్ కార్యక్రమం నిర్వహించినట్లు మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు మన్మోహాన్ పారాడా తెలిపారు. ర్యాలీని తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. తాండూరు పురవీదుల్లో సైక్లోథిన్ ర్యాలీ ఉత్యాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో మార్వడి యువమంచ్ ప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత యువతదే

### మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు



**షాద్‌నగర్, ఆగస్టు 25, (ప్రభాతవార్త) :** చేడు వ్యసనాల ద్వారా యువత భవిష్యత్తును కోల్పోతుందని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన బాధ్యతన నేటి యువతపైనే ఉందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు అన్నారు. ఆదివారం షాద్‌నగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పాలమాకుల సార వినయ్‌కుమార్‌గౌడ్, తదితర యువకులు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులును ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... నేటి యువత పేడదారిన పట్టకుండా మంచి మార్గంలో నడవాలని, ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. ప్రస్తుత పరిస్థితిల్లో దేశంలో, రాష్ట్రంలో అమ్మాయిలపై, దళితులపై జరుగుతున్న దాడులు బాధకరమైన విషయమని అన్నారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పలు సమస్యలపై వారితో చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా యువత త్వరలో జరగబోయే యూత్ ఫర్ యాంటి కరప్షన్‌లో భాగస్వాములమవుతామని తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లతీఫ్, ప్రభుదాస్, అవినాష్, అంజి, రవీంద్ర, శివలక్ష్మణ్, రాము, రాజేష్, మధు తదితర యువత పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 25, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణంలోని కాకతీయ పాఠశాలలో కృష్ణష్టమిని పురస్కరించుకొని శ్రీ కృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారి విద్యార్థులు గోపి, గోపిక వేషధారణలో అందరినీ అలరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఉట్ల కార్యక్రమంలో చిన్నారులు పాల్గొని చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... శ్రీ మహావిష్ణువు సృష్టిలోని జీవులకు బాధలు వచ్చినప్పుడు, లోకంలో పాపం హద్దుమిరినప్పుడు దుష్టులను శిక్షించి, జనులను రక్షించడం కోసం జీవుల రూపంలో అవరించి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ చేస్తుంటారని అన్నారు. మహావిష్ణువు లీలా అవతారంలో శ్రీ కృష్ణ అవతారం ఒకటని, భగవద్గీతను లోకానికి ఉపదేశించి శ్రీకృష్ణుడు జగద్గురువయ్యాడరని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణ గోపికల వేషధారణలో చిన్నారులు

# మౌలిక సౌకర్యాల కల్పనపై దృష్టి పెడతాం

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 25, (ప్రభాతవార్త) :** గత ప్రభుత్వం తెచ్చిన పంచాయతీ రాజ్ చట్టం ద్వారా మున్సిపాలిటీలకు, పాలకవర్గాలకు పూర్తి అధికారాలు కల్పించలేకపోవడంతోనే మున్సిపాలిటీలా అభివృద్ధి అంతంతమాత్రంగానే కొనసాగిందని, తమ ప్రభుత్వం మాత్రం అధికారులకు, పాలకవర్గానికి పూర్తి అధికారం ఇవ్వడానికి కృషి చేస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి అన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో ఆదివారం కాలనీ అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ... మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైనేజీ, పార్కులు, పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, మున్సిపాలిటీ వారు ఇండ్ల నిర్మాణం అనుమతి రూపంలో, ట్యాక్స్ రూపంలో పెద్ద మొత్తంలో డబ్బులను ప్రజల నుంచి వసూలు చేస్తున్నారని, దానికి తగ్గట్టుగా అభివృద్ధి మాత్రం చేయడం లేదన్నారు. గత ప్రభుత్వం నూతన మున్సిపాల్ చట్టంలో పాలకవర్గాలకు అధికారాలు కల్పించలేదని వాపోయారు. వార్డు పరిధిలోని ఆనంద్ కాలనీ, హైటెక్ కాలనీ, సూర్యకాలనీ, తిరుమల టౌన్‌షిప్‌లలో అభివృద్ధి పనులకు ఇప్పటికే 3 కోట్లు కేటాయించానని, అవసరమైతే అదనంగా నిధులు కేటాయిస్తానని ఆయన కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కౌన్సిలర్లకు ఎన్నో రకాల పనులు చేయాలని ఉన్నా కానీ చట్టంలో మాత్రం అధికారం కల్పించలేదన్నారు. రానున్న కాలనంలో పాలకవర్గాలకు అధికారాలు, బాధ్యతలు కల్పించేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పార్కుల అభివృద్ధికి చాలా డబ్బులు ఖర్చు చేసిన గాని పూర్తిస్థాయిలో పార్కులను అభివృద్ధి చేయలేకపోయారని, పార్కుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తానన్నారు. పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా మున్సిపాలిటీని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీలో ప్రణాళిక బద్ధంగా అన్ని కాలనీలను అభివృద్ధి చేయటకు మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేసుకొని అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. అనంతరం కాలనీ వాసులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను గజమాలను వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, సీనియర్ నేతలు చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూరు బస్వం, బాబర్‌ఖాన్, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, బాలరాజ్‌గౌడ్, 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ కొప్పునూరి ప్రవీణ్, రిటైర్ ఉపాధ్యాయుడు గంగిరెడ్డి, శ్రీనునాయక్, కాలనీ అధ్యక్షుడు లింగం యాదవ్, కాలనీ యూత్ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, కిరణ్, విఠల్‌గౌడ్, మాణిక్య ప్రభు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28నుంచి ఎస్‌జిఎఫ్ టోర్నమెంట్స్ సెలక్షన్స్

## ఎస్‌జిఎఫ్ శామీర్‌పేట జోనల్ సెక్రటరీ గుర్రం సత్తిరెడ్డి



విద్యార్థులకు ఖోఖో పోటీలు జరుగుతున్న దృశ్యం (ఫైల్)

**శామీర్‌పేట, ఆగస్టు 25, ప్రభాతవార్త** స్కూల్ గేమ్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) 68వ జోనల్ లేవల్ టోర్నమెంట్స్ సెలక్షన్స్‌కు పోటీలు ఈ నెల 28వ తేదీ నుంచి 30వరకు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జిఎఫ్ శామీర్‌పేట జోనల్ సెక్రటరీ గుర్రం సత్తిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలకు సంబంధించి జోనల్ లేవల్ టోర్నమెంట్స్‌లో సెలక్షన్స్ కోసం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 28న వాలీబాల్, 29న ఖోఖో, 30న కబడ్డీ పోటీలు నిర్వహించటం జరుగుతుందని, రోజుకు ఆయా తేదీల్లో ఒక క్రీడను మాత్రమే నిర్వహించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ క్రీడలలో అండర్-14ఇయర్స్ బాలుర, బాలికల, అండర్-17బాలుర, బాలికల టీమ్స్ ఈ పోటీల్లో పాల్గొనటం జరుగుతుందన్నారు. అండర్-14 పోటీలకు 01జనవరి2011తరువాత జన్మించిన వారు, ఆరవ తరగతి పై వారు పోటీలకు అర్హులని ఆయన అన్నారు.

అండర్-17 పోటీలకు 1జనవరి 2008తరువాత జన్మించిన వారు, ఆరవ తరగతి పై వారు అర్హులని అన్నారు. ఒక ఏజ్ కేటగిరిలో ఆడిన వారు మరో ఏజ్ కేటగిరిలో ఆడటానికి వీలు లేదన్నారు. ఈ క్రీడలలో పాల్గొనే విద్యార్థులు స్కూల్ నుంచి బోనాఫైడ్ సర్టిఫికెట్‌తో పాటు ఆధార్‌కార్డు తప్పనిసరి అని ఉండి అందించాలని ఆయన సూచించారు. ఈ క్రీడలలో పాల్గొనే వారు ఈ నెల 27వ తేదీ ఉదయం 10గంటల లోపు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూంకుంటలో జోనల్ సెక్రటరీ జి.సత్తిరెడ్డికి అందించాల్సి ఉంటుందన్నారు. అదే రోజు ఉదయం 11గంటలకు క్రీడా పోటీల టీమ్స్ డ్రా తీయబడుతుందన్నారు. ఇతర వివరాల కోసం 9490148731, 9246190425 ఫోన్‌నెంబర్లలో సంప్రదించవచ్చని అన్నారు. ఈ పోటీలు మజీద్‌పూర్‌లోని జైన్ హెరిటేజ్ కేంబ్రిడ్జ్ స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించటం జరుగుతుందని శామీర్‌పేట ఎస్‌జిఎఫ్ జోనల్ సెక్రటరీ గుర్రం సత్తిరెడ్డి తెలిపారు.

# సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బాలమల్లేశ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25, ప్రభాతవార్త** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఎన్.బాలమల్లేశ్ ఇక రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మూడు రోజుల పాటు హనుమకొండలో జరిగిన సిపిఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఆయనను సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సభ్యులు ఎన్నుకున్నారు.

సిపిఐలో ఉంటూ విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్‌లో పలు బాధ్యతలు నిర్వహించారు. కొన్నేళ్ల తరువాత ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శిగా ఎన్.బాలమల్లేశ్ పనిచేశారు. ఆయన పేదల కోసం సిపిఐ ఆధ్వర్యంలో పలు పోరాటాలు చేశారు. ఆ తరువాత సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గసభ్యులుగా ఎన్నికై పని చేస్తూ పార్టీ కోసం కృషి చేస్తూ వస్తున్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా కొనసాగుతున్న ఎన్.బాలమల్లేశ్ ఆయన పనితీరును గుర్తించి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఎన్నుకున్నట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా యాప్రాల్‌కు చెందిన ఎన్.బాలమల్లేశ్ సిపిఐ పార్టీలో దశలవారీగ పదవుల్లో రాణిస్తూ వస్తూ ఉన్నారు.

ఈ సందర్భంగ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన ఎన్.బాలమల్లేశ్ మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్న రాష్ట్ర కౌన్సిల్ సభ్యులకు, పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకులకు ఆయన దన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో సిపిఐని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండ కృషి చేస్తానని బాలమల్లేశ్ పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు ప్రాధాన్యతను ఇచ్చిందని సహకరించిన సిపిఐ నాయకులకు ప్రతి ఒక్కరికి బాలమల్లేశ్ దన్యవాదాలు తెలిపారు.

# నందివనపర్తిలో ఘనంగా పోచమ్మ బోనాలు



బోనాల ఊరేగింపులో శివసత్తుల విన్యాసాలు



పాల్గొన్న నాయకులు గ్రామస్తులు

**యాచారం, ఆగస్టు 25, ప్రభాతవార్త** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని పోచమ్మ తల్లి బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంస్కృతి సాంప్రదా యాలను అనుసరిస్తూ ప్రకృతిని దైవంగా భావించి గ్రామంలో ప్రజలంతా భక్తిశ్రద్ధలతో బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు బిఎన్‌రెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి కాం గ్రెస్ పార్టీ సీనియ ర్ నాయకులు మూడేడ్ల వెంకట్‌రెడ్డి పాల్గొని శివ సత్తుల ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ యూత్ సభ్యులు నిర్వాహకులు కాలే యాదయ్య బండి అలెగ్జాండర్ పెరు మండ్ల ఈశ్వరయ్య పెరుమండ్ల బుగ్గరాములు గుండె రాఘవేందర్ మరాఠి గణేష్ పెరుమండ్ల విక్రమ్ భూపతి రాములు తెలగ మల్ల ప్రశాంత్ కుమార్ సమన్వ యంతో పనిచేస్తూ కార్యక్రమానికి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మరాటి యాదయ్య చేట్టిమల్ల శాంతమ్మ భూపతి బుగ్గరాములు పంచాల యాదయ్య పెరుమండ్ల స్వామి కర్ణప్రసాద్ పెరుమండ్ల రమేష్ భూపతి శ్రావణ్ కుమార్ గ్రామస్తులు కంబాలపల్లి మల్లారెడ్డి నర్రె భాష న ర్రె శ్రీశైలం షాహిద్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న టీఎల్ఎఫ్ సభ్యులు

## సమాలోచన సదస్సు కరపత్రాలు విడుదల

**షాద్‌నగర్, ఆగస్టు 25, (ప్రభాతవార్త) :** మిషన్ ఎడ్యూకేషన్ తెలంగాణలో భాగంగా ఈనెల 27న మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలో నిర్వహించే విద్యా వ్యవస్థపై సమాలోచన సదస్సును నిర్వహించనున్నట్లు టీఎల్ఎఫ్ సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం షాద్‌నగర్ పట్టణంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన విద్యారంగ సంస్కరణల గురించి, అదేవిధంగా సమస్యల పరిష్కారాల గురించి చర్చించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. విద్యారంగ నిపుణులు, మేధావులు, ఉపాధ్యా, అధ్యాపక సంఘాల నేతలు, విద్యా సంస్థల యాజమాన్య నాయకులు అందరు తమ తమ సూచనలను సలహాలను తెలియజేయడానికి సమావేశానికి హాజరు కానున్నట్లు వారు తెలిపారు. మహబూబ్‌నగర్‌లోని వీవీ కన్వెన్షన్ హాల్‌లో జరిగి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆకునూరి మురళి, తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర చైర్మన్ కత్తి వెంకటస్వామి, అధ్యక్షుడు రామకృష్ణయ్య తదితరులు హాజరవుతున్నారన్నారు. విద్యారంగ అభివృద్ధికి టీఎల్ఎఫ్ రాష్ట్ర ప్రభుత్వానికి సంపూర్ణంగా సహకరిస్తుందని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎల్ఎఫ్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు మల్లేష్‌గౌడ్, షాబాద్ మండల అధ్యక్షుడు పాండు, ఆంజనేయులు, వంశీ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే శంకర్



మహిళలకు ఆర్వో వాటర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 25, (ప్రభాతవార్త) :** అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతగా ఉన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాస్మళ్లగూడ గ్రామానికి తాగడానికి ఆర్వో వాటర్ ప్లాంట్ నిర్మించి ఇస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఆదివారం ఇచ్చిన మాట ప్రకారం తన సొంత నిధులు 2లక్షలతో గ్రామంలో నెలకొల్పిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రాంభించి గ్రామానికి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు, పార్టీ నేతలు ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం గ్రామానికి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, అందుకు గ్రామస్థులందరి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గ్రామస్థులు శాలువతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, సీనియర్ నేత బాబర్‌ఖాన్, మనుమప్ప, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు గౌరవాధ్యక్షులు శివరాములు కురుమ, జంగ నర్సింహ్మ, కుమార్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, మాధవరెడ్డి, మహేందర్, నరేందర్, కృష్ణయ్య, ప్రభాకర్, శివలీల, మాధవి, యాదమ్మ, స్వరూప, లలితమ్మ, సవిత, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా రాష్ట్రస్థాయి త్వైకాండో చాంపియన్‌షిప్



విజేతలకు ధృవపత్రాలు అందజేస్తున్న జయంత్‌రెడ్డి, హనుమంతు

**ఘట్‌కేసర్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** క్రీడల్లో రాణించడం ద్వారా సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని త్వైకాండో గ్రాండ్ మాస్టర్ జయంత్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో మొదటి ఓపెన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి త్వైకాండో చాంపియన్‌షిప్ 2024ను నిర్వహించారు. క్రీడాలకార యనిర్వాహాక కార్యదర్శి కేపీ. హనుమంతు ఆధ్వర్యంలో ఆదివారం పోటీలు జరిగాయి. పోటీల్లో తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి 376 మంది బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. త్వైకాండో గ్రాండ్ మాస్టర్ జయంత్‌రెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. నాయకులు జవాజి లింగం ముదిరాజ్, ఎ.నాగరాజు, పి.నాగరాజు, అర్జున్, అబ్బుల్లా, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కోల్‌కత్తాలో వైద్య విద్యార్థిని హత్యాచారంపై ర్యాలీ

**ఘట్‌కేసర్, ఆగష్టు 25, ప్రభాతవార్త:** కొల్‌కత్తాలో ఇటీవల హత్యాచారానికి గురైన వైద్య విద్యార్థిని మృతికి నిరసనగా కొవొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఘట్‌కేసర్ పట్టణంలో ఆదివారం సాయంత్రం దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు కల్కి ఆసుపత్రి నుంచి రహదారిపై అంబేద్కర్ విగ్రహం వరకు కొవొత్తులతో ప్రదర్శన జరిపారు. కోల్‌కత్తాలోని ఆర్‌జికర్ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థినిపై జరిగిన దాడిని వారు ఖండించారు. దేశంలో మహిళలు, అమ్మాయిలపై జరుగుతున్న లైంగిక దాడులను ప్రభుత్వం అరికట్టి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి దాడులకు పాల్పడేవారికి కఠిన శిక్షణ అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో దిశ ప్రొటెక్షన్ ఫౌండేషన్ వెల్ఫేర్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్, నాయకురాళ్లు, సభ్యులు



ఘట్‌కేసర్‌లో కొవొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దిశ పౌండేషన్ సభ్యులు

# నాలుగు అంచల వ్యవసాయ పద్ధతిలోనే అధిక దిగుబడులు

**జిల్లా రైతు ప్రతినిధి బంకట్ లాల్ భాటి**

**శంషాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త** వ్యవసాయ రంగంలో వస్తున్న కొత్త విధానాలను అవలంభించి రైతులు వ్యవసాయం చేస్తే మంచి గిట్టుబాటు లభిస్తుందని రైతులు బంకట్ లాల్ బాటి, గాదే రాజశేఖర్ సూచించారు. శంషాబాద్ మండలంలోని గండిగూడలో ఉన్న హీరాలాల్ భాటి గార్డెన్‌లో సిసిఐఆర్ కేంద్రీయ ఔషధ సుగంద మొక్కల పరిశోధన సంస్థ సర్వో దయ మండలి సహకారంతో ఆదివారం ఏర్పాటు చేసిన సదస్సులో శంషాబాద్ జడ్చర్ల, షాద్‌నగర్ తదితర ప్రాంతాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యుడు గాదే రాజశేఖర్ రైతు బంకట్ లాల్ బాటి మా ట్లాడుతూ నాలుగు అందచల వ్యవసాయ విధానం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత తమ వ్యవసాయ క్షేత్రంలో పసుపు మునగ బెండ మహాగని పంటను ఏకకాలంలో పండించడం జరుగుతుందని వివరించారు. మరోవైపు సుగంధ ఔషధ మొక్కల పెంపకం వల్ల రైతులకు పెద్ద మొత్తంలో ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నాయని వివరించారు. సుగంధ మొక్కలనుంచి సుగంధం తైలాన్ని తయారుచేసే విధానాన్ని రైతులకు వివరించారు. ఎరువుల క్రిమిసంహారక మందులు వాడకుండా సహజమైన పద్ధతితో సాగు చేస్తే ప్రజల ఆరోగ్యం దెబ్బతినకుండా ఉంటుందని పెద్ద మొత్తంలో దిగుబడులు పెరిగే అవకాశం కూడా ఉంటుందని గాదే రాజశేఖర్ బంకట్ లాల్ రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో కేంద్రీయ ఔషధ సుగంధ మొక్కల పరిశోధన సంస్థ టెక్నికల్ అసిస్టెంట్ రంజిత్‌కుమార్ రైతులు కొండారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ బాలేష్ సర్వోదయ మండలి కార్యదర్శి శ్రీనివాస్ ఉదయ్ గౌడ్ శ్రీశైలం యాదవ్ గాదే రామ్మోహన్ కృష్ణ పటేల్ మహమ్మద్ సలీం వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.



